# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

బుధవారం 09 అక్టోబర్ 2024


## ప్రత్యేక కౌంటర్ల ద్వారా తక్కువ ధరలలో వంట నూనె

**రాయచోటి, అక్టోబరు 8, ప్రభాతవార్త:**



అన్నమయ్య జిల్లాలో ప్రత్యేక కౌంటర్ల ద్వారా తక్కువ ధరలలో వంట నూనె, టమాటా తదితర నిత్యావసర వస్తువులు అందుబాటులోకి తెస్తామని జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ పేర్కొన్నారు. మంగళవారం సాయంనరతం రాయచోటి కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా సంయుక్త కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి నిత్యావసర వస్తువుల ధరల పర్యవేక్షణ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ప్రత్యేక కౌంటర్లలో వంట నూనె, తదితర నిత్యావసర వస్తువుల ధరలను కమిటీ నిర్ణయించిన ప్రియ గోల్డ్ వంట నూనె మార్కెట్ ధర రూ.128 ఉండగా కౌంటర్‌లో రూ.122, ఫ్రీడం సన్‌ఫ్లవర్ ఆయిల్ మార్కెట్ ధర రూ.140 ఉండగా ప్రత్యేక కౌంటర్‌లో రూ.133 ఇలా తక్కువ ధరలకు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ సమావేశంలో పౌరసరఫరాల డీఎం శివరాం, ఏడీ మార్కెటింగ్ త్యాగరాజు, జిల్లా పౌరసరఫరాల శాఖాధికారి రఘురాం, కొలతలు, తూనికల శాఖాధికారి, జిల్లాలోని ప్రముఖ వ్యాపారులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తకోడూరులో దొంగల హల్చల్

### 50 వేల నగదు 50 తులాల బంగారు చోరి

**రైల్వేకోడూరు,అక్టోబర్ 8,ప్రభాతవార్త:**



రైల్వేకోడూరు పట్టణంలోని కొత్త కోడూరు నందు నివాసం ఉంటుందా కృష్ణ అనే వ్యక్తి ఇంట్లో 50 తులాల బంగారు 50 వేల నగదును దొంగతనం జరిగినట్లు బాదితులు తెలిపారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ ఇంటిలో ఎవరూ లేరని సమయాన్ని గుర్తించిన చోరీ గాళ్ళు ఎట్టకేలకు చోరీ గాళ్ల ఇంటి తాళాలను తీసివేసి ఇంటిలో ఉన్న బీరువాలోని నగదును బంగారును ఎత్తుకెళ్లినట్లు బాధితులు బోరున విలపించారు. అయితే తాము ఇంట్లో లేని శిషయాన్ని తెలుసుకొని ఈ అగత్యానికి పాల్పడినట్లు బాధితులు తెలిపారు. దీని పై స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది.

# సిఐ తల్లి దారుణ హత్య

- అదృశ్యమైన పదిరోజులకు వీడిన మిస్టరీ
- హత్యచేసి శశ్మానంలో పాతశవం కింద పూడ్చిన వైనం
- ఉమ్మడి చిత్తూరుజిల్లాలో సంచలనం రేపిన సిఐ తల్లి హత్యకేసు
- స్మశానంలోనే శవపరీక్షలు నిర్వహించిన పోలీసులు



హత్యచేసిన స్వర్ణకుమారి



స్వర్ణకుమారి పాతచిత్రం



అదుపులోకి తీసుకొన్న వెంకటేష్



స్వర్ణకుమారి మృతదేహాన్ని వెలికితీస్తున్న దృశ్య

**మదనపల్లె, అక్టోబర్ 8 ప్రభాతవార్త :**

అన్నమయ్య జిల్లా మదనపల్లెలో పది రోజుల క్రితం అదృశ్యమైన ధర్మవరం సిఐ తల్లి స్వర్ణకుమారి (62) దారుణహత్యకు గురైన సంఘటన అలస్యంగా వెలుగులోకి వచ్చింది. హత్యచేసిన స్వర్ణకుమారిని అయోధ్యనగర్ వెనుక వున్న స్మశానంలో పాతశవం వున్న గుంతలోనే గొనెసంచిలో పెట్టి పూడ్చేశారు. తాలుకా పోలీసుల కథనం మేరకు వివరాలిలా వున్నాయి. పట్టణశివారులోని జగన్‌కాలనీలో నివాసం వున్న స్వర్ణకుమారి ఒంటరిగా జీవనం కొనసాగిస్తోంది. ఈమె కుమారుడు ధర్మవరంలో సిఐగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఒంటరిగా మదనపల్లెలో వుండే స్వర్ణకుమారికి దైవభక్తి ఎక్కువ కావటంతో తరచూ ఆలయాలకు వెళుతూ వుంటుంది. ఈ క్రమంలో గత నెల 28న తన ఇంటి సమీపంలో వున్న వెంకటేష్ ఆలయంకు తీసుకెళ్తానని చెప్పటంతో అతనితో కలిసి ఇంట్లో నుంచి వెళ్లింది. 11 గంటల సమయంలో స్వర్ణకుమారి స్నేహితురాలు ఫోన్ చేయగా, ఫోను పనిచేయలేదు. సాయంత్రం అయినా ఇంటికి రాలేదు. ఆలయాలకు వెళ్లే అలవాటు వున్న స్వర్ణకుమారి ఎక్కడికైన పూజకు వెళ్లివుంటుందని అనుకున్నారు. ఎక్కడికి వెళ్లిన 1వ తేది ఫించన్ కోసం వచ్చే అమె ఈనెల 1వ తేది రాకపోవటంతో స్థానికులకు అనుమానం కలిగింది. ఈ విషయంను ధర్మవరంలో వున్న కుమారుడు నాగేంద్రప్రసాద్‌కు తెలిపారు. వెంటనే మదనపల్లెకు చేరుకున్న నాగేంద్ర ప్రసాద్ తల్లి అదృశ్యమైనట్లు తాలుకా పోలీసులకు ఫిర్యాదు చేశారు. తాలుకా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగించారు. దర్యాప్తులో స్వర్ణకుమారికి సంబంధించిన నగలు ఓ ప్రైవేటు ఫైనాన్స్ సంస్థలో వున్నట్లు గుర్తించారు. వాటిని అమె అదృశ్యమైన రోజే రూ.4.5లక్షలకు కుదవ పెట్టినట్లు తెలిసింది. స్వర్ణకుమారిని ఇంట్లో నుంచి తీసుకెళ్లిన వెంకటేష్ శనివారం, ఆదివారం ఇంటి వద్దనే వుండి అనంతరం పరార్ కావటంతో పోలీసులు వెంకటేష్‌పై అనుమానం కలిగింది. దీంతో అతని కోసం పలుచోట్ల గాలించగా మంగళవారం బెంగళూరులో వున్నట్లు గుర్తించారు. అతని అదుపులోకి తీసుకుని స్వర్ణకుమారి గురించి విచారించగా, అమెను హత్యచేసి పూడ్చేసినట్లు తెలిసింది. నిందితుడు ఇచ్చిన సమాచారం మేరకు అయోధ్యనగర్‌లోని స్మశానవాటికలో పాతశవం వున్న గోతిలోనే పూడ్చినట్లు గుర్తించి, మృతదేహంను వెలికి తీశారు. గొనెసంచిలో కట్టి గుంతలో పడేశారు. మృతదేహం కొద్దిగా కుళ్లినట్లు వుండటంతో స్మశానంలోనే శవపరీక్షలు పూర్తిచేయించి కుటుంబసభ్యులకు అప్పగించారు. అదృశ్యం కేసును హత్యకేసుగా మార్చి దర్యాప్తు చేస్తున్నట్లు డిఎస్పీ కొండయ్య, సిఐ కళావెంకటరమణలు తెలిపారు. ఈ కేసులో ఇంకా ఎంతమంది వున్నారో గుర్తించి వారిని అరెస్టు చేయటం జరుగుతుందని తెలిపారు.

**స్వర్ణకుమారి ఇంటి వద్ద అలుముకున్న విషాదం :-**

మదనపల్లె జగన్‌కాలనీలో విషాదం అలుముకుంది. 10రోజుల క్రితం అదృశ్యమైన స్వర్ణకుమారి తిరిగి వస్తుందని ఆశపడిన స్థానికులకు అమె హత్యకు గురైందని తెలుసుకుని బోరున విలపించారు. ఆదే కాలనీలో వున్న వెంకటేష్, నీరుగట్టువారిపల్లికి చెందిన మరో యువకుడితో కలిసి హత్య చేశాడు. స్వర్ణకుమారి కుటుంబసభ్యులు మదనపల్లెకు చేరుకుని కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

**పాతశవం వున్న గుంతలోనే పూడ్చిన వైనం :-**

స్వర్ణకుమారిని హత్యచేసి ఒక గోనె సంచితో పెట్టి అయోధ్యనగర్ స్మశానవాటికలో ఇటీవలే పూడ్చిన పాతశవం వున్న గోతిని తవ్వి అందులోనే పూడ్చేశారు. అలాచేస్తే ఎప్పటికి గుర్తుపట్టలేరని నిందితులు భావించారు. మృతదేహంను గోనెసంచిలో పెట్టి వుండటంతో వంకర కావటం జరిగింది.

**నిందితుల కోసం గాలింపు :-**

స్వర్ణకుమారి హత్యకేసులో వెంకటేష్‌తో పాటు ఇంక ఎంతమంది వున్నారనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఇప్పటికే వెంకటేష్‌తో పాటు నీరుగట్టువారిపల్లికి చెందిన అనిల్ అనే యువకుడిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు తెలిసింది. ఇంకా ఎవరూ వున్న వదిలిపెట్టే ప్రసక్తేలేదని డిఎస్పీ తెలిపారు.

## అంతా హడా వుడి - మళ్లీ యధావిది

### అధికారుల అలసత్వం - ఇసుకాసూరుల వీరంగం

**రాజంపేట,అక్టోబర్ 08,ప్రభాతవవార్త :**





అధికారులు అంతా హడావుడి చేశారు అయితే మళ్లీ కాసేపటికి వ్యవహారం యధావిదిగా కొనసాగింది. దీన్నిబట్టి చూస్తే అధికారుల అలసత్వం ఎంతో అక్రమ ఇసుకాసూరుల వీరంగం ఏ స్థాయిదో చెప్పకనే తెలుస్తోంది. మంగళవారం వార్తా దినపత్రికలో ప్రచురితమైన "బ్లాక్ మార్కెట్‌లో ఇసుక - భరే రేట్లు" అన్న వార్తకు రాజంపేట సబ్ కలెక్టర్ బాగానే స్పంధించినట్లు తెలుస్తోంది. బ్లాక్ మార్కెట్‌లో ఇసుకను అధిక రేట్లకు విక్రయిస్తున్న వారిపట్ల కఠిన చర్యలు తీసుకోవాలని రైల్వే కోడూరు తాహశీల్దార్‌ను సీరియస్ గానే ఆదేశాలు ఇచ్చినట్లు కూడా తెలిసింది. దీంతో రెవెన్యూ అధికారులు కొంత మంది ప్రైవేటు కాంట్రాక్టర్లు కూడా అధిక రేట్లకు విక్రయిస్తున్న అక్రమ ఇసుక నిల్వల ప్రాంతానికి హుటా వుటిన వెళ్లి అక్రమ ఇసుక వ్యాపారులు భయపడి పారిపోయో విధంగా కాసేపు రెవెన్యూ అధికారులు, సిబ్బంది బాగానే హడా వుడి చేసినట్లు తెలుస్తోంది. దీన్ని చూసిన ప్రజలు కూడా అక్రమంగా ఇలాంటి విక్రయాలు చేస్తే ప్రభుత్వ తీసుకొనే చర్యలు చాలా కఠినంగా ఉంటాయనే భావనా భయం కూడా ప్రజల్లో నెలకొన్నట్లు తెలియజూస్తుంది. ఇదంతా ఒక వైపు జరుగుతుండగానే ఎవరి నుంచి ఎంత ముట్టిందో ఎక్కడ నుంచి పోన్లు వచ్చాయో లేదా నేరుగా సంబంధిత అధికారులతో మధ్యవర్తులు ఏం మంతనాలు జరిపారో తెలియదు కానీ కేవలం రెండు మూడు గంటల్లోనే హడా వుడి అంతా సద్దు మనిగింది. ఇంతలోనే అక్రమ విక్రయ దారులకు ఇసుకను తీసుకు వచ్చే లారీలు రానే వచ్చాయి. ఆ సమయంలో కొంత మంది ప్రభుత్వ సిబ్బంది మీడియా ప్రతినిధులు నిలువరించినా ఇసుక టిప్పర్‌లు తీసుకుని వెళ్లేందుకు అక్రమార్కులు రానే వచ్చారు. వారి చేయాల్సిన వీరంగం చేసి దౌర్జన్యంగా ఇసుక లారీలను తీసుకెళ్లడంతో అడ్డుకున్న సిబ్బంది ఏమీ చేయలేని పరిస్థితిలో మిన్నకుండిపోయినట్లు తెలిసింది. దీంతో అధికారుల హడా వుడి జరిగింది. అంతలోనే అక్రమ ఇసుక విక్రయదారుల వీరంగం జరిగి కథ అవినీతితోనే ముగిసింది.

## శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవాలయంలో

**బద్వేలు అర్బన్, అక్టోబర్ 8 ప్రభాతవార్త :**



పట్టణంలోని పోరుమామిళ్ల రోడ్డలో వెలసిన శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవాలయంలో మంగళవారం రాత్రి సంతాన లక్ష్మిదేవి అలంకారంలో దర్శనమిచ్చారు. ఆలయ కమిటి ధర్మకర్త ప్రొద్దుటూరు కిశోర్‌కుమార్, అధ్యక్షులు దేవతి సురేంద్ర, సెక్రటరీ ఇమ్మడిశెట్టి సత్యనారాయణల ఆధ్వర్యంలో వేదపండితులు ఓరుగంటి సీతారామశాస్త్రి, ప్రసాద్(అప్పి) తో పాటు మంత్రోచ్చారణల మధ్య స్వామి వారికి అభిషేకం, సహస్రనామార్చనతో పాటు పలు రకాల విశేష పూజలు నిర్వహించారు. ఉభయదాతలుగా పొట్టి శ్రీరాములు సర్కిల్ ప్రెసిడెంట్ జూటూరు నాగరాజ, సతీమణి శైలజరాణి, కుమారుడు వంశీకృష్ణ సతీమణి శుభదీక్ష కుటుంబ సభ్యులకు స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ సెక్రటరీలు చిప్పగిరి ఆంజనేయులు, దేవతి సుధాకర్, ట్రెజరర్ దేవతి మల్లికార్జున, వైస్ ప్రెసిడెంట్లు ఓబుశెట్టి చిన్న సుబ్బరాయుడు, తిరువీధి లక్ష్మణరావు, వడ్లపూటి నాగభూషణం, యువజన సంఘం అధ్యక్షులు చిన్న సత్యనారాయణ, వైస్ ప్రసిడెంట్ సాయి కార్తీక్, గౌరవాధ్యక్షులు పత్తి సాయి పవన్, అడ్వయిజర్ మిట్టా సాయికుమార్, కొప్పరపు తరుణ్, ట్రెజరర్ ఓరుగంటి సాహస్ మిత్ర తో పాటు పలువురు కమిటి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

### అక్టోబరు 14 నుంచి 20 వరకు

## పల్లెపండగ పంచాయతీ వారోత్సవాలు



**రాయచోటి, అక్టోబరు 8, ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల మేరకు అన్నమయ్య జిల్లాలో అన్ని గ్రామ పంచాయతీలలో అక్టోబరు 14 నుంచి 20 వరకు పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు పూర్తి స్థాయిలో సన్నద్ధంగా ఉన్నామని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కల్యాణ్‌కు వివరించారు. మంగళవారం విజయవాడ నుంచి జిల్లా కలెక్టర్లు, ఉపాధి హామీ సమన్వయ శాఖల అధికారులతో ఉప ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పల్లె పండగ పంచాయతీ వారోత్సవాలను విజయవంతం చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేయడం జరిగింది. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఆగస్టు 23న జిల్లాలో నిర్వహించిన గ్రామసభల ద్వారా రూ.71 కోట్ల విలువైన పనులకు తీర్మానాలు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో అక్టోబరు 14 నుంచి 20 వరకు స్థానిక ప్రజా ప్రతినిధుల సమక్షంలో భూమి పూజలు, శంకుస్థాపనల ద్వారా పనులు ప్రారంభించేందుకు రూటు మ్యాప్ సిద్ధంగా ఉంచుకున్నట్లు పేర్కొన్నారు. వారోత్సవాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని చేపట్టే పనుల వివరాలను గ్రామాలలో ప్రదర్శించాలని సూచించారు. సచివాలయ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది, లైన్ డిపార్ట్‌మెంట్లు, స్థానిక ప్రజా ప్రతినిధులు అందరూ ఇందులో భాగస్వాములు కావాలని, నిర్దిష్ట కాలంలో పనులన్నీ పూర్తి చేయడానికి బాధ్యతాయుతంగా కృషి చేయాలని ఉప ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఈ సమావేశంలో పంచాయతీరాజ్, డ్వామా, ఆర్‌డబ్ల్యూఎస్, పంచాయతీ, సచివాలయ తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎగ్జిబిషన్లో నిర్వాహకుల దోపిడిని అరికట్టండి

### వైసీపీ కౌన్సిలర్ భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి వినతి

**ప్రొద్దుటూరు, అక్టోబర్ 08, ప్రభాతవార్త:**



ప్రొద్దుటూరు మున్సిపల్ ఎగ్జిబిషన్ మున్సిపల్ గెజిట్ ప్రకారం కాకుండా ఎగ్జిబిషన్ గుత్తేదారులు అధిక ధరలను అమలు చేస్తూ ప్రజలను నిలువు దోపిడి చేస్తున్నారని తక్షణమే అరికట్టాలని మున్సిపల్ వైసీపీ కౌన్సిలర్ భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ సంధర్భంగా మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో కమీషనర్‌ను నేరుగా కలిసి అభివృద్ధి పత్రం అందజేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రొద్దుటూరు మున్సిపల్ ఎగ్జిబిషన్‌లో మున్సిపల్ గెజిట్ ప్రకారం కాకుండా అధిక రేట్లతో ప్రజల నుంచి డబ్బులు వసూలు చేసున్నారని వినతిపత్రంలో తెలిపారు. మున్సిపల్ గెజిట్ ప్రకారం ప్రవేశ రుసుం పెద్దలకు 25రూపాయలు, పిల్లలకు 15రూపాయలు వసూలు చేయాల్సి ఉండగా ఐదు రూపాయలు పెంచి వసూలు చేస్తున్నారని ఫిర్యాదు చేశారు. అలాగే వినోద పరికరాల రేట్లు పెద్దలకు 80, పిల్లలకు 40 రూపాయలు వసూలు చేయాల్సి ఉండగా ఏకంగా వంద రూపాయలు వసూలు చేస్తున్నట్లు తెలిపారు. తక్షణమే ప్రజలకు అవగాహణ కల్పించే క్రమంలో ఎగ్జిబిషన్ ఆవరణలో గెజిట్ ధరలను రోడ్డుల ద్వారా ప్రజలకు తెలిసేలా చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే గతంలో మున్సిపాలిటీకి బకాయి పడిన ఎగ్జిబిషన్ గుత్తేదారుల నుండి ఆర్ఆర్ యాక్ట్ ప్రకారం వసూలు చేయాలని డిమాండ్ చేస్తూ అందుకు తాము కూడ సహకరిస్తామని తెలిపారు. టిడిపి నాయకులు ప్రవీణ్‌కుమార్ రెడ్డి గతంలో మీడియా ద్వారా అమలు చేయాలని కోరిన సంగతి తెలిసిందే అన్నారు.

## డీటీసి గారు ట్రావెల్స్ వారి దసరా దందా ఆపగలరా!!



**ప్రొద్దుటూరు రూరల్, అక్టోబర్ 08, ప్రభాతవార్త:**

దక్షిణ భారతదేశంలో మైసూర్ తర్వాత అత్యంత వైభవంగా దసరా ఉత్సవాలు జరిగేది ప్రొద్దుటూరు లోనే అన్నది లోక ప్రసిద్ధి. అలాంటి దసరా ఉత్సవాలను కనులారా చూడాలని ఉద్యోగం, వ్యాపారం, విద్య తదితర అవసరాల కోసం ఒక్క ప్రొద్దుటూరు వాసులే గాక కడప జిల్లా వ్యాప్తంగా వేలాది మంది హైదరాబ్, విజయవాడ, బెంగుళూరు, చెన్నై తదితర ప్రాంతాల్లో ఉన్నవారంతా ఈ దసరా పండుగ వేళ సొంత ఊర్లకు చేరుకుంటారు. దీనిని అవకాశంగా తీసుకొని ప్రైవేట్ ట్రావెల్స్ వారు దోపిడికి తెరలేరు. సాధారణ రోజుల్లో హైదరాబాద్ నుండి ప్రొద్దుటూరుకు సీటింగ్ టికెట్ రూ.500 నుండి రూ.600 వరకు పలికేది. దసరా దంద సంధర్భంగా రూ.1200 నుండి రూ.1600కు, స్లీపర్‌కు రూ.800 నుండి రూ.1000 ఉండే ధరలు రూ.1800 నుండి రూ.2000కు పెంచి అమ్ముతున్నారు. ఇక విజయవాడ నుండి ప్రొద్దుటూరుకు సీటింగ్ రూ.600 నుండి రూ.800ఉండేది రూ.1600 నుండి రూ.2000, స్లీపర్ రూ.800 నుండి రూ.1000 ఉండేది రూ.1800 నుండి రూ.2200కు పెంచి అమ్మకాలు సాగిస్తున్నారు. ఇక బెంగుళూరు, చెన్నైకి వెల్లే ట్రావెల్స్ బస్సులు కూడ ఇదే ధరలతో ప్రజల అవసరాన్ని అవకాశంగా తీసుకొని నిలువు దోపిడికి పాల్పడుతున్న రవాణా శాఖ అధికారులు మాత్రం చెడు వినము, చెడు చూడము, చెడు మాట్లాడము అనే మూడు కోతుల్లాగా చెవులు, కళ్ళు, నోరు మూసుకొని విధులు నిర్వహిస్తున్నారేమో అన్న విమర్శలు వెలువెత్తుతున్నాయి. ఎవరో వచ్చి ఫిర్యాదు చేస్తేనే చర్యలు తీసుకుంటామని వేచి చూసే బదులు ఒక్కసారి ప్రైవేట్ ట్రావెల్స్ వారి ధరలు ఆయా ట్రావెల్స్ వారి వెబ్‌సైట్‌లో గాని, లేదా టికెట్ బుకింగ్ యాప్స్‌లో పరిశీలించిన ఈ ప్రైవేట్ ట్రావెల్స్ వారి దోపిడి స్పష్టంగా కనబడుతుంది.

**అనుమతి కాంట్రాక్ట్ క్యారేజ్, నడిపేది స్టేజి క్యారెజ్**

వీటికి తోడు ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులకు ఉన్న అనుమతి కాంట్రాక్టు క్యారేజ్ అనుమతి..అంటే బయలుదేరే స్థాణంలో మాత్రమే ప్రయాణికులను ఎక్కించుకొని గమ్యస్థానం చేరే వరకు మధ్యలో ఎక్కడా ప్రయాణికులను ఎక్కించుకోరారు. కానీ ట్రావెల్స్ యజమానులు కాంట్రాక్ట్ క్యారేజ్ నిబంధనలు తుంగలో తొక్కి స్టేజి క్యారెజ్ లాగా ప్రొద్దుటూరు నుండి హైదరాబాద్‌కు బయలుదేరిన బస్సు దువ్వూరు, చాగలమర్రి, ఆళ్లగడ్డలలో ఆపి ప్రయాణికులను ఎక్కించుకోవడం ఒక ఎత్తయితే నంద్యాలలో బైపాస్ ద్వారా వెళ్లాల్సిన బస్సుకు సుమారు 8కిలోమీటర్ల మేరకు నంద్యాల పట్టణంలోకి వెళ్లి ప్రయాణీకుల ను ఎక్కించుకుంటూ రవాణా శాఖ ఇచ్చిన కాంట్రాక్టు క్యారజ్ అనుమతులను తమకు తామే స్టేజి క్యారెజ్‌గా మార్చుకొని తమ ఇష్టానుసారంగా బస్సులను తిప్పుతున్నారు. ఇలా మధ్యలో బస్‌ను ఆపినప్పుడు వృధా అయిన సమయంను సరిదిద్దుకునేందుకు కర్నూల్ దాటిన తర్వాత బస్సును పరిమితికి మించిన వేగంతో నడిపి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడటం ట్రావెల్స్ వారికి నిత్య కృత్యం అయింది.

**అనుమతులు ప్రయాణీకుల రవాణాకు చేసేది కార్గో వ్యాపారం**

ప్రయాణీకుల రవాణా వాహణంలో ప్రయాణీకులు వారి లగేజి మాత్రమే రవాణా చేసేందుకు అనుమతి పొందిన ట్రావెల్స్ వారు ప్రయాణీకుల రవాణా అనే విషయాన్ని పక్కన పెట్టి ప్రధానంగా సరుకు రవాణా అనేది ముఖ్య వ్యాపారంగా నిర్వహిస్తున్నదని చెప్పవచ్చు. సరుకు రావాణా కోసమే బస్సుబాడీ కట్టించే సమయంలో ప్రత్యేక క్యాబిన్లు కూడ ఏర్పాటు చేసుకోవడం చూస్తే ట్రావెల్స్ యాజమాన్యం వారు సరుకు రవాణాకు ఎంతటి ప్రాధన్యత ఇస్తున్నారో అర్థం చేసుకోవచ్చే. ట్రావెల్స్‌లో రవాణా చేసే పార్సల్‌లో ఏమి ఉందో పంపే వ్యక్తి చెప్పే వివరాలు మాత్రమే రాసుకున్న ట్రావెల్స్ వారు అందులో ఏముందో పరిశీలించే అవకాశం లేకపోవడంతో నిషేధిత వస్తువులతో పాటు, బిల్లులు లేకుండా పన్నులు చెల్లించకుండా ఎలక్ట్రానిక్ ఉత్పత్తులు, ఫర్నీచర్ వస్తువులు, నూనె ఉత్పత్తులు తదితర వస్తువులు నిరంతరం తరలిస్తున్న విశయం బహిరంగ రహస్యం. ఇటివలే ఒక ట్రావెల్స్‌లో గంజాయి తరలిస్తున్న విషయం పోలీసుల విచారణలో బయటపడిన విషయం తెలిసిందే. ప్రయాణీకుల వాహణంలో సరుకు రవాణా చేయడం తప్పు అని తెలిసినా రషీదు ఇచ్చి మరీ సరుకులు తరలిస్తున్నారు అంటే మమ్మల్ని ఎవరు అడగరు, ఆపరు అనే ధీమా ట్రావెల్స్ యాజమాన్యం వారిలో కనిపిస్తోంది. ఈ ధీమా వెనుక ఉన్నది వాణిజ్య పన్నుల శాఖ అధికారులా, రవాణా శాఖ అధికారులా అన్నది ప్రజలకు అర్థం కానీ ప్రశ్నలా మిగిలింది. మరి ప్రజల ప్రశ్నకు ఏ శాఖ అధికారులు సమాధానం ఇస్తారో వేచి చూద్దాం.



**ఆర్‌టీఓ వివరణ**

ప్రొద్దుటూరూ ఆర్‌టిఓ మురళీని వివరణ అడుగగా ట్రావెల్స్ యజమానులతో సమావేశం నిర్వహించామని అధిక ధరలకు టికెట్స్ విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించామని, అంతేకాక ప్రయాణం మధ్యలో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహిస్తామని, టిక్కెట్ ధరలపై ప్రయాణికులను విచారిస్తామని అన్నారు. ప్రయాణికుల లగేజికాకుండా సరుకులు రవాణా చేస్తే చర్యలు తప్పవన్నారు. అలాగే మధ్యలో కొన్ని ఊర్లలో బస్ ఆపి ప్రయాణికులను ఎక్కించుకుంటున్నట్లు ఆర్‌టీఓ దృష్టికి తీసుకెళ్లగా కాంట్రాక్ట్ క్యారెజ్ పర్మిట్‌తో అలా ఎక్కించుకోకూడదని మా తనిఖీలో దొరికితే చర్యలు తప్పవన్నారు.

## పక్కా గృహ నిర్మాణాల్లో అవినీతికి పాల్పడిన వారిపై క్రిమినల్ కేసు పెట్టాలి

**ముద్దనూరు, అక్టోబర్ 08, ప్రభాతవార్త:**

ముద్దనూరు మండలంలో మరియు పట్టణంలోని గృహ నిర్మాణాల్లో అవినీతి అక్రమాలకు పాల్పడి చేతి వాటం ప్రదర్శించిన హౌసింగ్ ఏఈ, ఇంజనీరింగ్ అసిస్టెంట్‌పై క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సీపీఎం జిల్లా కమిటి సభ్యులు బి.దస్తగిరి రెడ్డి, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరనాల శివకుమార్ మంగళవారం నాడు విలేకరుల సమావేశంలో డిమాండ్ చేశారు. స్థానిక ఆర్ అండ్‌బి అతిధి గృహంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సొంతింటి కలను సాకారం చేసుకోవాలనే ఆశతో పేదలు నిర్మించుకునే పక్కా గృహ నిర్మాణాల్లో అధికారులు అవినీతి, అక్రమాలకు పాల్పడటం దారుణమన్నారు. నిజమైన లబ్దిదారులకు బిల్లులు, కడ్డీలు మంజూరు చేసేందుకు సిమెంట్, ఇసుక కూపన్లు ఇచ్చేందుకు లబ్దిదారుల నుండి డబ్బులు డిమాండ్ చేసి వేధింపులకు గురి చేయడం నకిలీ లబ్దిదారులను పంపి సంతకాలు ఫోర్జరీ చేయించి ఇసుక, సిమెంట్, కడ్డీలు తరలించి బ్లాక్‌లో అమ్ముకోవడం, అధికారులు సమన్వయంతో చేసిన అవినీతి అక్రమాలపై తక్షణమే హౌసింగ్ పీడీ, కలెక్టర్ సమగ్ర విచారణ జరపాలన్నారు. కార్యక్రమంలో సీపీఎం నియోజకవర్గ కార్యదర్శి జీ.ఏసుదాసు పాల్గొన్నారు.



## కలెక్టర్ ఆదేశాలు
## తుంగలో తొక్కిన ఓ కార్పొరేషన్ ఉద్యోగి

- స్పందించిన రెవెన్యూ యంత్రాంగం



**సిద్దవటం, అక్టోబరు 8, ప్రభాతవార్త:**
కనుమలోపల్లి గ్రామ పంచాయతీ పొలంలో సర్వే నెంబర్ 70/3లో 70 సెంట్లు గల ప్రభుత్వ భూమిలో ఒక కార్పొరేషన్ ఉద్యోగి ఆక్రమించుకొని గ్రామ పంచాయతీ అప్రూవల్ లేకుండా రేకుల షెడ్లు నిర్మాణం చేసి అమ్మవారిపేరిట విగ్రహాలు నిలబెట్టి ప్రభుత్వ స్థలం అన్యాక్రాంతం చేయడానికి విశ్వ ప్రయత్నాలు చేస్తున్నాడు. కొంత మంది జిల్లా సర్వోన్నత అధికారికి ఫిర్యాదు చేయడంతో కలెక్టర్ ఆదేశాలతో ఆ స్థలంలో హెచ్చరిక బోర్డు అమర్చారు. అయితే జిల్లా కలెక్టర్ ఆదేశాలు తుంగలో తొక్కి బోర్డు పీకి వేయడంతో వెంటనే మండల రెవెన్యూ యంత్రాంగం మండల తహసీల్దారు మురాద్‌షావలీ ఆదేశాలతో మంగళవారం హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వీఆర్వో శ్యాంబాబు మాట్లాడుతూ మాపై అధికారులు ఆదేశాలతో హెచ్చరిక బోర్డు తిరిగి అమలు చేశామని ప్రభుత్వ స్థలం అన్యాక్రాంతం చేస్తే చర్యలు తప్పవని కోర్టు పరిధిలో ఉన్న సమస్య పరిష్కారం అయ్యేంత వరకు ఈ ప్రదేశంలో ఎటువంటి కార్యక్రమాలు నిర్వహించకూడదని ఆయన తెలిపారు.

## మండల విస్తరణాధికారిగా మెహతాబ్ యాస్మిన్

**సిద్దవటం, అక్టోబరు 8, ప్రభాతవార్త:**



సిద్దవటం మండల విస్తరణాధికారిగా విధులు నిర్వహిస్తున్న పులి రాంసింగ్, వి.ఎన్.పల్లె మండల ఈవోపీఆర్డీగా బదిలీ కావడంతో పోరుమామిళ్ల మండలం నుంచి సిద్దవటం మండల విస్తరణాధికారిగా మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల పరిధిలో ఉన్న 18 గ్రామ పంచాయతీలలో ప్రజల మౌలిక వసతులపై గ్రామాలు పరిశుభ్రంగా ఉంచేందుకు నా వంతు కృషి చేస్తానని గ్రామ పంచాయతీలో ముఖ్యంగా తాగునీరు, పారిశుద్ధ్యం, రోడ్డుకు ఇరువైపులా ముళ్ల పొదలు తొలగించడానికి ప్రతి ఒక్కరూ తోడ్పడాలని గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండాలని మండల పరిధిలో ఉన్న 18 గ్రామ పంచాయతీలలో ఏమైనా సమస్యలుంటే గ్రామ పంచాయతీ సెక్రటరీకి తెలియజేయాలని ఆమె సూచించారు.

## రాష్ట్ర ప్రభుత్వం సూచనల మేరకే దరఖాస్తుల స్వీకరణ

- అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ రవి



**సిద్దవటం, అక్టోబరు 8, ప్రభాతవార్త:**
రాష్ట్రంలో నూతన మద్యం పాలసీపై మద్యం దుకాణాలకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామని ఇందులో ఎటువంటి అపోహలు ఉండవని మంగళవారం సిద్దవటం ఎక్సైజ్ పోలీసు స్టేషన్‌లో దరఖాస్తుదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ ఎక్సైజ్ పీఎస్ పరిధిలో నూతన మద్యం పాలసీపై 8 మద్యం దుకాణాలకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామని మద్యం పాలసీపై రాష్ట్ర ప్రభుత్వం అమలు పరిచిన సూచనల మేరకు దరఖాస్తులు తీసుకుంటున్నామని అట్లూరు 1, ఒంటిమిట్ట 2, సిద్దవటం 5 మద్యం దుకాణాలకు దరఖాస్తులు అందుతున్నాయని కొంత మంది సిద్దవటంలో మద్యం దుకాణాలపై సలహాలు అడిగారని రాష్ట్ర ప్రభుత్వం అమలు పరిచిన సూచనల మేరకే దరఖాస్తులు స్వీకరిస్తున్నామని మంగళవారం సాయంత్రానికి దరఖాస్తులు ఎక్కువగా పెరిగే అవకాశం ఉందని సోమవారం సాయంత్రానికి ఎక్సైజ్ పరిధిలో 23 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ రాజశేఖర్ మద్యం షాపుల దరఖాస్తుదారులు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే చర్యలు తప్పవు

**కలికిరి, అక్టోబరు 8, ప్రభాతవార్త:**



ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుక అక్రమ రవాణాకి పాల్పడితే చర్యలు తప్పవని కలికిరి మండలం తహసీల్దారు మహేశ్వరీభాయ్ ఇసుక అక్రమదారులను హెచ్చరించారు. మంగళవారం మండలంలోని మేడికుర్తి పంచాయతీ బాహుదానదిలో ఉన్న ఇసుక రీచ్‌ను తహసీల్దారు సందర్శించారు. అనంతరం తహసీల్దారు మాట్లాడుతూ ఇసుక రవాణాకు ప్రభుత్వ అనుమతి తప్పనిసరన్నారు. ఎవరైనా అతిక్రమించి అక్రమంగా ఇసుకను తరలిస్తే వారిపై క్రిమినల్ చర్యలు తప్పవని తహసీల్దారు హెచ్చరించారు. ప్రభుత్వం నిర్దేశించిన ధరల ప్రకారం నగదు చెల్లించి లబ్ధిదారులు ఇసుకను ఉచితంగా పొందవచ్చని తహసీల్దారు తెలిపారు. మంగళవారం బాహుదానదిని సందర్శిస్తున్నట్లు సమాచారం తెలుసుకున్న ఇసుక అక్రమదారులు అక్కడికి రాకుండా పరారయ్యారు.

## పంచాయతీ కార్యదర్శికి సన్మానంతో ఘనంగా వీడ్కోలు



**పెండ్లిమర్రి, అక్టోబరు 8, ప్రభాతవార్త:**
పెండ్లిమర్రి మండలం, వెల్లటూరు పంచాయతీ కార్యదర్శి వీరపు లక్ష్మీపతి వెల్లటూరు సచివాలయం నుంచి బదిలీ అయి పెండ్లిమర్రి పంచాయతీ కార్యదర్శిగా మంగళవారం పూర్తి బాధ్యతలు చేపట్టనున్న దృష్ట్యా ఆయనకు వెల్లటూరు సచివాలయ సిబ్బంది, సర్పంచ్ నాగార్జునరెడ్డి అధ్యక్షతన ఘనంగా సన్మానించి, వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా హాజరైన పలువురు మాట్లాడుతూ 25 సంవత్సరాల తన సుదీర్ఘ సేవలో దాదాపు 18 సంవత్సరాలు ఇదే మండలంలోని పలు పంచాయతీలలో పనిచేసిన లక్ష్మీపతి ఇక రాబోయే ఐదు సంవత్సరాలలో ఇక్కడే పదవీ విరమణ పొందిన ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేన్నారు. ఇక సన్మాన కార్యక్రమంలో వెల్లటూరు తెదేపా నాయకురాలు అంజలి, వెల్లటూరు మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి, వెల్లటూరు పెట్రోలు బంకు యజమాని పెద్దిరెడ్డి రామ్మోహన్‌రెడ్డి, చంద్రారెడ్డి, మాజీ వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## భార్యాభర్తల అదశ్యంపై కేసు నమోదు

**పీలేరు, అక్టోబరు 08 ప్రభాతవార్తః**
అప్పుల బాధతో భార్యాభర్తలు అదశ్యంపై కేసు నమోదు చేశామని సీఐ యుగంధర్ మంగళవారం తెలిపారు. పట్టణంలోని తిరుపతిరోడ్డు మార్గంలో గల బండ్లవంకలో నివాసం ఉంటున్న రెడ్డిశేఖర్(33), స్థానిక సూపర్‌మార్కెట్‌లకు నిత్యావసర సరుకులు సరఫరా చేసే ఏజెన్సీ నిర్వహిస్తూ ఉంటాడు, ఈ క్రమంలో ఇతనితో పాటు ఆయన భార్య దీప(30)ఇతను సోమవారం ఉదయం నుంచి ఇంటికి తాళం వేసి అదశ్యమైయ్యారు.

## శిల్పారామం, ఉలిమెళ్లలేక్‌లలో దసరా సంబరాలు



**పులివెందుల, అక్టోబరు 8, ప్రభాతవార్త ః**
పులివెందులలోని శిల్పారామం, ఉలిమెళ్లలేక్‌లలో ఈనెల 11వ తేదీ నుండి 13వ తేదీ వరకు దసరా సంబరాలు నిర్వహించనున్నట్లు పరిపాలనాధికారి సుధాకర్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఆయా కార్యాలయాల వద్ద దసరా సంబరాలకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిల్పారామంలో ఈనెల 11న సాయంత్రం మదనపల్లెకు చెందిన సూర్యడ్యాన్స్ అకాడమీ, 12న పులివెందులకు చెందిన శ్రీరాజా కళా నిలయం, 13న పులివెందులకు చెందిన యువరాజా డ్యాన్సింగ్ స్కూల్ చిన్నారులచే నృత్యప్రదర్శనలు, కోలాటం ప్రదర్శన ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. అలాగే ఉలిమెళ్ల లేక్‌లో 11న పులివెందులకు చెందిన యువరాజా డ్యాన్సింగ్ స్కూల్ చిన్నారులచే కోలాటం, జానపదం, సినీ పాటలకు నృత్య ప్రదర్శన, 12న పులివెందులకు చెందిన విజయవాడ ఎక్స్‌లెంట్ ఇన్‌స్టిట్యూట్, నాగార్జున స్కూల్ చిన్నారులచే సాంస్కృతిక కార్యక్రమాలు, 13న పులివెందులకు చెందిన రాజా కళానిలయం చిన్నారులచే నృత్య ప్రదర్శనలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సందర్శకులు పెద్ద ఎత్తున తరలివచ్చి శిల్పారామం, ఉలిమెళ్లలేక్‌లలో నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలను జయప్రదం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఆయా కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

## గర్భిణులను గుర్తించి సేవలందించాలి



**వేంపల్లె, అక్టోబరు 8, ప్రభాతవార్త ః**
గర్భిణులను గుర్తించి 12 వారాల్లోనే వివరాలు నమోదు చేయాలని అదనపు జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎ.ఉమామహేశ్వరకుమార్ అన్నారు. తాళ్లపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణులకు అందించాల్సిన సేవల గురించి వివరించారు. పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత, తదితర వాటి గురించి వివరించారు. కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఎస్.మునిరెడ్డి మాట్లాడుతూ వ్యాధి నిరోధక టీకాల గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ నిజాముద్దిన్, డాక్టర్ పృథ్వీ, హెల్త్ ఎడ్యుకేటర్ షపివున్నీసా, ఎంపీహెచ్‌ఈవో ఫక్రుద్దీన్, ఎంవివి ప్రసాద్, ఎంపీహెచ్‌ఈవో, సూపర్‌వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇండియా కూటమి విజయం హర్షనీయం



**వేంపల్లె, అక్టోబరు 8, ప్రభాతవార్త ః**
దేశానికి ముకుటాయమాయమైన జమ్మూకాశ్మీర్‌లో ఇటీవల జరిగిన ప్రతిష్టాత్మకమైన ఎన్నికల్లో కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి విజయం సాధించడం హర్షనీయమని రాజ్యసభ మాజీ సభ్యులు, ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్.తులసిరెడ్డి అన్నారు. మంగళవారం వేంపల్లెలో సంబరాలు నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడుతూ హర్యానాలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి గతానికంటే సీట్లు పెరిగినప్పటికీ అధికారంలోకి రాలేకపోవడం విచారకరం అన్నారు. త్వరలో జరగబోవు మహారాష్ట్ర, జార్ఖండ్ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని, కాంగ్రెస్‌కు అటు దేశ వ్యాప్తంగా, ఇటు రాష్ట్రంలో మంచి రోజులు రాబోతున్నాయని తులసిరెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సుబ్రహ్మణ్యం, రామకృష్ణ, అమర్‌నాథ్‌రెడ్డి, ఉత్తన్న, వెంకటేష్, నాగరాజు, ఐచర్ రమణ, బద్రి, రవి, తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రైడే.. డ్రైడే పట్ల అవగాహన కల్పించాలి



**పులివెందుల, అక్టోబరు 8, ప్రభాతవార్త ః**
ఆరోగ్య కార్యకర్తలు ప్రతి శుక్రవారం ఫ్రైడే.. డ్రైడే పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని బాకరాపురం వైద్యాధికారి డాక్టర్ శాంతకుమార్ అన్నారు. పులివెందులలోని బాకరాపురం అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళారం ఆశాడే సమావేశం నిర్వహించారు. ఆరోగ్యకార్యకర్తలు, ఆశ కార్యకర్తలకు టార్చ్‌లైట్లు పంపిణీ చేశారు. ఈ సంరద్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి శుక్రవారం ఆరోగ్య కార్యకర్తలు ప్రతి ఇంటిని సందర్శించి ఇంటిలోపల నిల్వ ఉంచిన ప్రాంతాలలో టార్చ్‌లైటు ఉపయోగించి లార్వాను గుర్తించాలన్నారు. ఒకవేళ లార్వాను గుర్తిస్తే నీటిని తొలగించడం కానీ, అబైల్ పిచికారి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్‌ఈవో సిద్దయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కలుషితమైన ఆహారం అనారోగ్యానికి మూలం

**పీలేరు, అక్టోబరు 08 ప్రభాతవార్తః**
నియోజకవర్గంలోని కలకడ మండలం ఎర్రకోటపల్లె ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య సిబ్బంది ఆశకార్యకర్తల సమావేశం మంగళవారం జిల్లా ప్రోగ్రామ్ అధికారి మునీశ్వర నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కలుషితమైన ఆహారం, నీరు అనారోగ్యానికి మూలమన్నారు. వర్షాకాలం వల్ల సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని నాణ్యతగల ఆహారం నీరు తీసుకోవాలని ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. పంచాయతీ అధికారులతో కలిసిపనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి జయరామయ్య, పీహెచ్ఎస్ సుబ్బరత్నమ్మ, వెంకటేశ్వర్లు, రెడ్డెమ్మ, శ్రీలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



## రైతు బజారు ఏర్పాటు చేయండి

**పీలేరు, అక్టోబరు 08 ప్రభాతవార్తః**
పీలేరులో రైతు బజారు ఏర్పాటుచేయాలని గత రెండు సంవత్సరాలుగా అప్పటి కలెక్టర్, జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులకు వినతిపత్రాలు అందజేస్తున్న రైతు బజారు ఏర్పాటు కావడం లేదని పీలేరు ప్రకతి వ్యవసాయ నిపుణులు బోదేషావలి అన్నారు. ప్రకతి వైపరీత్యాలు ఏర్పడినప్పుడు కూరగాయల ధరలు అధికంగా పలికి సామాన్యులు కొనలేని పరిస్థితి ప్రభుత్వం రైతు బజారుల్లో సబ్సిడీలో కూరగాయాలను అందించడం జరుగుతుంది. ఇటీవల కాలంలో టమోటా, ఉల్లిపాయ, ఆలుగడ్డ తదితర కూరగాయల ధరలు అధికంగా పలికినప్పుడు ప్రభుత్వం సామాన్యులకు అందుబాటులో ఉండేవిధంగా ప్రభుత్వమే కొని సబ్సిడీ రూపంలో రైతు బజారుల్లో అమ్మడం జరుగుతుంది. పీలేరు పరిసర ప్రాంత ప్రజలకు అందుబాటులోకి రావడం లేదు,మన రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి అచ్చంనాయుడు మార్కెటింగ్ శాఖవారితో మాట్లాడి ఆశాఖ ద్వారా కూరగాయలను కొని రైతు బజార్లలో వినియోగదారులకు అందుబాటులో ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పీలేరు పరిసర ప్రాంత ప్రజలు వినియోగదారులు ఈఅవకాశాన్ని వినియోగించుకోలేకపోతున్నారు. కాబట్టి ఇప్పటికైనా జిల్లా అధికారులు దీనిపై దష్టి సారించి వీలైనంత త్వరగా పీలేరులో రైతు బజారు ఏర్పాటుచేయాలని బోదేషా కోరారు.

## కౌన్సిల్ సమావేశంలో ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్



**మైదుకూరు,అక్టోబర్ 08,ప్రభాతవార్త:**
మైదుకూరు మున్సిపాలిటీ కౌన్సిల్ అత్యవసర సమావేశంలో ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ పట్టణ సుందరీకరణకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని అందులో భాగంగా ప్రముఖుల విగ్రహాలు ఉన్న సర్కిలలో విద్యుత్ దీపాలు, నూతనంగా విగ్రహాల ఏర్పాటు,నాలుగు రోడ్ల యందు జాతీయ జెండా, సుందరీకరణ, మున్సిపాలిటీ స్వాగతం బోర్డులు, రహదారి వెంట లైటింగ్ సిస్టం, ప్రణాళికల సిద్దం చేయాలని ఆదేశించడమే కాకుండా మున్సిపాలిటీలో ప్రభుత్వ స్థలాలు ఎక్కడ ఉన్నాయో గుర్తించాలని అంతేకాకుండా మాంసం దుకాణాలు, చేపలు, చికెన్ షాపులు ఒకేచోట ఉండేలా స్థలాలు గుర్తించాలని, పట్టణ ప్రజలకు మార్కెట్ సమస్య ఉన్నది ఈ సమస్యకు పరిష్కారం దిశగా మనం ఆలోచన చేస్తూ ఎక్కడైతే ప్రభుత్వ స్థలాలు అనుకూలంగా ఉన్నాయో వాటిని మనము చూసి అనువైన చోట నిర్మించే విధంగా ఆలోచన చేద్దా మని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కమిషనర్ శ్రీనివాసులు రెడ్డి,మున్సిపల్ వైస్ చైర్మన్ మూలే రేణుక(8 వార్డు కౌన్సిలర్)పలు ప్రభుత్వ అధికారుల సిబ్బంది,మున్సిపాలిటీ సిబ్బంది,కౌన్సిలర్స్, పట్టణ అధ్యక్షుడు దాసరిబాబు,టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులకు సెనగ విత్తనాలు పంపిణీ



**మైదుకూరు,అక్టోబర్ 08,ప్రభాతవార్త:**
కడప జిల్లా మైదుకూరు మండలంలోని కెవికె ఒనిపెంట సీనియర్ శాస్త్రవేత్త మరియు అధిపతి డాక్టర్ యం.బాలకృష్ణ,శనగ రకాలైన ఎస్.బి.ఈ.జి-452 మరియు ఎస్.బి.ఈ.జి -776 విత్తనాలను వారు చేసే క్షేత్ర ప్రదర్శనలు నిమిత్తమైన పులివెందుల రెవిన్యూ డివిజన్ పరిధిలోని వివిధ గ్రామాలైన రైతులకు అందజేశారు. విత్తన శుద్ధి,విత్తన మొతాదు మరియు తీసుకోవలసిన మెలకువల గురించి వారికి సవివరంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ రైతులు డాక్టర్ ఎన్ శ్రీ విద్యాని పాల్గొన్నారు.

## వృథాగా పోతున్న ఎల్లమ్మరాజు చెరువు నీరు

- చేపల కోసమే ఈ తంతు అంటున్న ప్రజలు
- అరికట్టడంలో అధికారుల అలసత్వం



**చిట్వేలి, అక్టోబరు 8, ప్రభాతవార్త:**
జిల్లాలో 2వ అతి పెద్ద చెరువుగా పేరుగాంచిన ఎల్లమరాజు చెరువు నీరు వృథాగా బయటకు తరలిపోతున్నప్పటికీ నివారించడంలో అధికారులు అలసత్వం వహిస్తున్నారన్న విమర్శలు చిట్వేలి మండల వ్యాప్తంగా వినిపిస్తున్నాయి. 14 గ్రామాలకు వందల ఎకరాల సాగునీటితో పాటు, తాగునీటికి అవసరమైన భూగర్భ జలాన్ని అందించడంలో ఈ చెరువుకు ఓ ప్రత్యేకత ఉంది. గడిచిన నెల మధ్యలో వినాయకుని నిమజ్జనాలకు చిట్వేలితో పాటు ఇతర మండలాల నుంచి వినాయకుని ప్రతిమలు ఎక్కువ మొత్తంలో ఈ చెరువులో నిమజ్జనం గావించారు. కాగా నిమజ్జన సమయంలో ప్రతిమలు పూర్తి స్థాయిలో మునిగినప్పటికీ ప్రస్తుతం అవినీటిలో కలవక నిమజ్జనం చేసిన చోట కుప్పలుగా పడి ఉన్నాయి. 30 శాతం మేర ఉన్న చెరువు నీరు కొద్ది రోజుల వ్యవధిలోనే అడుగంటే స్థాయికి చేరిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. దీనికి కారణం చేపల వేట కోసమే చెరువు నీటిని బయటికి పంపుతున్నారన్న విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. చెర్లోపల్లె గ్రామానికి చుట్టు నివసించే యానాదులు ఈ చెరువులో చేపలు పడుతూ జీవనాన్ని సాగించేవారు. కాగా చేప పిల్లలను పెంచింది ఒకరైతే పెత్తనం మరొకరు చేపట్టి ఎవరిని చెరువులోకి రానివ్వకుండా అజమాయిషీ చేశారన్న విమర్శలు లేకపోలేదు. చేపలు పట్టేందుకై బెస్త జాతులకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అధికారులు మౌనం వెనక అర్థాలేమిటని ప్రశ్నిస్తున్నారు. చేపలు పట్టే గడువు ఎప్పటి వరకు ఉందన్న విషయాల కోసం సంబంధిత అధికారిని చరవాణిలో సంప్రదించేందుకు ప్రయత్నించగా స్పందించకపోవడం గమనార్హం. వీటన్నింటినీ పర్యవేక్షించి బయటకు వెళ్లే వృథా నీటిని అరికట్టవలసిన రెవెన్యూ ఇరిగేషన్ శాఖ ఏమాత్రం పట్టించుకోకపోవడంపై ఆరోపణలు గుప్పుమంటున్నాయి. చెరువు బాగోగులపై ఆయకట్టు వ్యవస్థ లేకపోవడమే కారణమని మేధావులు అంటున్నారు. గతంలో బోర్ల నుంచి నీరు రాక సాగుకు, తాగుకు మండల వ్యాప్తంగా రైతులు ప్రజలు పడ్డ ఇబ్బందులు అధికారులు మరిచారా..? అని ప్రజలు వాపోతున్నారు. ప్రసఉత్తం అంతంమాత్రమే ఉన్న వర్షాలతో చేకూరుతున్న నీటిని వృథా కానివ్వకుండా భద్రపరిచి ప్రజలకు మేలు చేయాలని మండల ప్రజలు అధికారులకు మొరపెట్టుకుంటున్నారు.

## గజలక్ష్మీదేవిగా శ్రీ భద్రకాళీ అమ్మవారు

**చిట్వేలి, అక్టోబరు 8, ప్రభాతవార్త:**



శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా పాత చిట్వేలిలోని శ్రీభద్రకాళీ అమ్మవారు 6వ రోజు మంగళవారం గజలక్ష్మీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ప్రత్యేక పూలతో, ఆభరణాలతో అర్చనలతో శోభాయమానంగా అమ్మవారిని అర్చకులు మృత్యుంజయ అలంకరించారు. భక్తుల కోర్కెలను తీర్చే కొంగు బంగారం శ్రీభద్రకాళీ అమ్మవారిని పెద్దఎత్తున భక్తులు దర్శించుకున్నారు. అమ్మవారిశాలలో శ్రీవాసవీ మాత కృష్ణమూర్తి అవతారంలో భక్తులను కటాక్షించారు. స్థానిక శివాలయంలో శ్రీశ్యామలాంబ అమ్మవారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ పెద్దలు తీర్థ ప్రసాద వినియోగం గావించారు.

## వెలుగుసంస్థకు టాటా వింగర్ 14సీటర్ బస్సు



బస్సును అందజేస్తున్న దృశ్యం

**మదనపల్లె, అక్టోబర్ 8 ప్రభాతవార్త :**
పట్టణ సమీపంలోని అమ్మచెరువుమిట్ట వద్ద ఉన్న వెలుగుసంస్థకు ఇండియన్ ఆయిల్‌కార్పొరేషన్(ఐఓసి)వారి సౌజన్యంతో టాటావింగర్-14సీటర్ బస్సును ఉచితంగా అందజేశారు. ఐఓసి వారి దాతృత్వంతో సిఎస్ఆర్ ఫండ్స్ తరపున బస్సును చిత్తూరు టెర్మినల్ మేనేజర్ ప్రేమకుమార్ వెలుగు సెక్రటరి ఉదయ్ మోహన్‌రెడ్డికి ఈ వాహనాన్ని అందజేశారు. 28సంవత్సరాల నుంచి దివ్యాంగులకు, వృద్దులకు విశిష్ట సేవలు అందిస్తున్న వెలుగు సంస్థను గుర్తించి వారి సేవలను మరింతగా మెరుగుపరచడానికి టాటావింగర్ 14సీటర్స్ వాన్ బస్సును బహుకరించారు. ఈ సందర్భంగా వెలుగు సెక్రటరీ ఉదయ్‌మోహన్‌రెడ్డి మాట్లాడుతూ ఐఓసి వారు గతంలో వెలుగుసంస్థకు సోలార్, సోలార్ లైటింగ్ సిస్టం, డస్కులు, బీరువాలు అందజేశారన్నారు. ప్రస్తుతం బస్సును అందజేయడం పట్ల వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ రఘునాథ్‌రెడ్డి, కన్వీనర్ భాగ్యలక్ష్మి, ఐఓసి సభ్యులు కైలాస్, డిప్యూటి జనరల్ మేనేజర్ అమీర్‌సర్దార్, అరుణ్‌ప్రసాద్, సేల్స్ మేనేజర్ ఆనందరెడ్డి, వెలుగు సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## మిట్స్‌లో సోలార్‌పై అవగాహన సదస్సు

**కురబలకోట, అక్టోబర్ 8 ప్రభాతవార్త :**



మాట్లాడుతున్న దృశ్యం

మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో సోలార్ ఎనర్జీపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హైదరాబాద్‌లోని ప్రేయర్ ఎనర్జీ సర్వీసెస్ ప్రైవేటు లిమిటెడ్, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ ముత్యాలు, వంశీక్రిష్ణలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సౌర విద్యుత్ సామర్థ్యంలో ప్రస్తుతం భారతదేశం ప్రపంచవ్యాప్తంగా 4వ స్థానంలో ఉందన్నారు. గృహ వినియోగదారులకు పాతికేళ్ళవరకు పైసా కరెంటు బిల్లు కట్టనవసరం లేకుండా ఇంటికి రాయితీపై తక్కువ ఖర్చుతో సౌర విద్యుత్ వెలుగులు పంచే ఒక పథకాన్ని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తోందని తెలిపారు. సౌర విద్యుత్ వినియోగం వైపు ప్రోత్సహించి కరెంటు వినియోగాన్ని తగ్గించి వారికి విద్యుత్ భారం నుంచి ఉపశమనం కల్పించాలనే ఉద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకమే రూఫ్ టాప్ సోలార్ కార్యక్రమం అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల గవర్నింగ్ బాడీ మెంబర్ టిజి.రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## శివాలయం పూజా సామాగ్రికి వేలం పాటలు



వేలం పాట నిర్వహిస్తున్న దృశ్యం

**మదనపల్లె, అక్టోబర్ 8 ప్రభాతవార్త :**
పట్టణంలోని మడికయ్యల శివాలయం నందు మంగళవారం పూజా సామాగ్రి దుకాణానికి ఆలయ నిర్వాహకులు వేలం పాటలు నిర్వహించారు. ఈ వేలం పాటల్లో భార్గవి రూ.45వేలకు దక్కించుకొన్నట్లు ఆలయ కమిటీ మాజీ ఛైర్మెన్ రైస్‌మిల్ శశి తెలిపారు. రెండేళ్ళపాటు ఈ పూజాసామాగ్రి దుకాణం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధికారులతో పాటు టిడిపి నాయకులు సిమెంటు రమణ, పూజారులు పాల్గొన్నారు.

## 14న మండల సర్వసభ్య సమావేశం

**లక్కిరెడ్డిపల్లె, అక్టోబర్ 08, ప్రభాతవార్త :**
మండల సర్వసభ్య సమావేశం 14వ తేదీ సోమవారం జరగనున్నట్లు ఎంపిడిఓ జి.రెడ్డెయ్య ఓ ప్రకటనలో తెలిపారు. 14న సోమవారం జరిగే మండల సర్వసభ్య ఎంపిపి మద్దిరేవుల సుదర్శన్‌రెడ్డి అధ్యక్షతన జరగనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ముఖ్యంగా ఉపాధి హామీ పథకం, వ్యవసాయశాఖ, పౌరసరఫరాలు, రెవెన్యూ శాఖ, విద్యాశాఖ, వైద్యశాఖ, ఆరోగ్యశాఖ, తాగునీటి సమస్య, విద్యుత్, ఉద్యానవన, రవాణాశాఖ, పంచాయతీరాజ్ శాఖ, అబ్కారీ శాఖ, సంక్షేమ హాస్టల్ శాఖ, వాటర్ షెడ్, అటవీశాఖ, పలు రకాల శాఖల సమస్యలపై చర్చించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల ప్రజా ప్రతినిధులు, ఎంపిటిసిలు, సర్పంచులు, అన్ని శాఖల అధికారులు హాజరు కావాలని ఆయన కోరారు.

## ఆరోగ్యసమస్యల పరిష్కారంనకు కృషి చేయాలి



**రాజుపాళెం,అక్టోబర్08,ప్రభాతవార్త.**
ప్రతిగ్రామంలో సీజనల్ వ్యాధులతో తలెత్తు ఆరోగ్యసమస్యలు ఎప్పటికప్పుడు గుర్తించి పరిష్కారంనకు అందరు ఆరోగ్యశాఖ అధికారులు, ఏయన్ఎంలు, కార్యకర్తలు, ఆశాలు సమిష్టి కృషితో పనిచేయాలని డిప్యూటి డిఎంహెచ్ఓ శాంతికళ తెలిపారు. మండలంలో మంగళవారం జరిగిన ఆశాడే సమావేశంనకు డిప్యూటిడిఎంహెచ్ఓ శాంతికళ హాజరైనారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యంగా సీజనల్ వ్యాధులు నివారణకు చర్యలు తీసుకోవాలని, గ్రామాలలో ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో కాన్పులు విషయం తెలుపాలని, గర్భవతులను పిఎంయస్ఎంఏ కార్యక్రమంనకు ఆరోగ్యకేంద్రంనకు తీసుకురావాలని పిఎంఎంఇవై పథకంలో చేర్చాలని తెలిపారు. ఆశాకార్యకర్తలతో గ్రామాలవారిగా సమీక్ష నిర్వహించారు ఆమె. ఈకార్యక్రమంలో డాక్టరు మంజుల, సిహెచ్ఓ సుభాషిణి, సూపర్‌వైజర్ లక్ష్మీనారాయణ, సరస్వతి ఎంయల్‌హెచ్‌పిలు, ఏయస్ఎంలు, ఆశాకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో మల్లీశ్వరీ సేవలు మరువలేనివి

**రాయచోటి, అక్టోబరు 8, ప్రభాతవార్త:**



వీరబల్లి మండల అభివృద్ధి అధికారి మల్లీశ్వరీ సేవలు మరువలేనివని ఎంపీపీ గాలివీటి రాజేంద్రనాథ్‌రెడ్డి అన్నారు. బదిలీ సందర్భంగా ఆమెకు మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది మరియు ప్రజా ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. మండలంలో వీరి సేవలు అమోఘమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, సర్పంచులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

